# EXTENSION ACTIVITIES CONDUCTED DURING THE ACADEMIC YEAR: 2025-26

| S.NO | EVENT | DATE |
|---|---|---|
| 1 | VYAVAHAR DIVAS 2K25 PRESS NOTE, ADC DBG | 06-08-2025 |
| 2 | QUIT INDIA RALLY PRESS NOTE, ADC DBG | 09-08-2025 |
| 3 | NATIONAL LIBRARIAN DAY, ADC DBG | 13-08-2025 |
| 4 | NSS VOLUNTEERS PARTICIPATED IN BIS WALKATHAN AT RK BEACH | 15-10-2025 |
| 5 | ELOCUTION ON POTTI SRIRAMULU AT KALABHARATHI WINNERS- | 01-11-2025 |
| 6 | POLICE STATION CELANING PROGRAMME, ADC DBG | 02-11-2025 |
| 7 | RALLY ON AWARENESS DRUGS - | 24.11.2025 |
| 8 | AIDS AWARENESS RALLY, ADC DBG | 01-12-2025 |
| 9 | MEGA BLOOD DONATION, ADC DBG | 12-12-2025 |
| 10 | WORLD MEDITATION DAY, ADC DBG | 21-12-2025 |
| 11 | JASWANTH RD PARADE DELHI MET DISTRICT COLLECTOR | 09-02-2026 |
| 12 | CLEANLINESS AWARENESS DRIVE 2026 CYCLING COMPETITION WINNERS | 10-02-2026 |
| 13 | TRAFFIC RULES, PRESS CLIP IN EENADU | 26-03-2026 |

**VYAVAHAR DIVAS 2K25 PRESS NOTE, ADC DBG ON 06-08-2025**





సాక్షి

# ఘనంగా వ్యవహార్ దివస్-2025

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న శ్రీనివాసరావు తదితరులు

డాబాగార్డెన్స్: డాబాగార్డెన్స్‌లో ఉన్న ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం 'వ్యవహార్ దివస్-2025' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వీఎస్ కృష్ణ డిగ్రీ కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జీవనయానంలో వాణిజ్యశాస్త్రం ప్రాధాన్యత, వాణిజ్యానికి-వ్యాపారానికి మధ్య తారతమ్యం, వాటి వినియోగం గురించి వివరించారు. దీనిలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్లు, వివిధ రకాల ప్రాజెక్టులను ఆయన తిలకించి అభినందించారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బీఈవీఎల్ నాయుడు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాలల రీజనల్ మేనేజర్ పి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ కదారి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్వీ బాబ్జి, ఆదిత్య కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి వి.నూకరాజు, అధ్యాపకురాలు ఎస్.వాసవీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# QUIT INDIA RALLY PRESS NOTE, ADC DBG ON 09-08-2025




**సాక్షి**

## విద్యార్థుల క్విట్ ఇండియా ఉద్యమ ర్యాలీ

**డాబాగార్డెన్స్:** ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు శనివారం క్విట్ ఇండియా ఉద్యమ ర్యాలీ చేపట్టారు. 1942 ఆగస్టు 9న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ర్యాలీ డాబాగార్డెన్స్, అల్లిపురం పరిసర ప్రాంతాల్లో సాగింది. ర్యాలీ పొడవునా విద్యార్థులు, కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వరాజ్యం మా జన్మహక్కంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బీఈవీఎల్ నాయుడు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కళాశాలల ఉత్తరాంధ్ర రీజినల్ మేనేజర్ పి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ కడారి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్వీ బాబ్జి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.భాస్కరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.శ్రీనివాసరెడ్డి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




**ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు**

10/08/2025 | Visakhapatnam South | Page : 9
Source : https://epaper.sakshi.com/

NATIONAL LIBRARIAN DAY, ADC DBG ON 13-08-2025




సాక్షి

# ఘనంగా జాతీయ లైబ్రేరియన్ దినోత్సవం

**డాబాగార్డెన్స్:** డాబాగార్డెన్స్‌లో ఉన్న ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం జాతీయ లైబ్రేరియన్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాలల ఉత్తరాంధ్ర రీజినల్ మేనేజర్ పి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ కడారికుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌వీ బాబ్జి, గ్రంథాలయ అధికారి కె.రాంబాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.శ్రీనివాసరెడ్డి పాల్గొని గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర డాక్టర్ బీఈవీఎల్ నాయుడు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కో కన్వీనర్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌వీ బాబ్జీ, గ్రంథాలయ అధికారి కె.రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

13/08/2025 | Visakhapatnam South | Page : 13
Source : https://epaper.sakshi.com/


**NSS VOLUNTEERS PARTICIPATED IN BIS WALKATHAN AT RK BEACH ON 15-10-2025**






**ELOCUTION ON POTTI SRIRAMULU AT KALABHARATHI WINNERS ON 01-11-2025**





## POLICE STATION CELANING PROGRAMME, ADC DBG ON 02-11-2025




శుక్రవారం । 14 । నవంబర్ । 2025 । విశాఖపట్నం

సాక్షి స్థానికం


### టూటౌన్ పీఎస్‌ను శుభ్రం చేసిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు



అల్లిపురం: డాబాగార్డెన్స్‌లోని ఆదిత్య డిగ్రీ అండ్ పీజీ కాలేజీకి చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు సుమారు 30 మంది గురువారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ వీవీసీఎం ఎర్రంనాయుడు ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ బీసీఎస్ఎన్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వి. బాబ్జి, ఉత్తరాంధ్ర రీజనల్ మేనేజర్ పి. రామకృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. భాస్కరరావు, ఏపీఓ ఎ. వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల సేవలను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, కార్యదర్శి ఎన్. సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు అభినందించారు.

## POLICE STATION CELANING PROGRAMME, ADC DBG ON 02-11-2025




ఈనాడు
విశాఖపట్నం

సోమవారం 3 నవంబరు 2025

### పరిశుభ్రతతో వ్యాధులు దూరం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ బి.సి.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కళాశాలకు చెందిన ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు స్థానికంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సీఐ ఎం.శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్.వి.బాబ్జీ, అధ్యాపకులు పి.రామ్మకృష్ణారెడ్డి, ఎస్.భాస్కరరావు, ఎ.వినోద్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు

**RALLY ON AWARENESS DRUGS ON 24-11-2025**






**AIDS AWARENESS RALLY, ADC DBG ON 01-12-2025**






## MEGA BLOOD DONATION, ADC DBG ON 12-12-2025




**ABHINAVA ANDHRA PAPER**
*VISAKHAPATNAM CITY ::*
డిసెంబరు 13, 2025

### 94 మంది 'ఆదిత్య' విద్యార్థుల రక్తదానం

**దాతలను అభినందించిన విద్యా సంస్థల ప్రతినిధులు**





**విశాఖపట్నం(జగదాంబ), అభినవ ఆంధ్ర:** స్థానిక ఆదిత్య డిగ్రీ, పి.జి. కళాశాల, డాబాగార్డెన్స్ శాఖలో 'యూనివర్సల్ ఎ హెల్త్ కవరేజ్ డే ' పురస్కరించుకొని శుక్రవారం లయన్స్ క్లబ్, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల ఉత్తరాంధ్ర/రీజనల్ మేనేజర్ పి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ఎ. గణేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.వి. బాల్జి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు విద్యార్థినివిద్యార్థులు మొత్తం 94 మంది రక్తదానం చేశారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్నా విద్యార్థినివిద్యార్థులను, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లను, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. భాస్కరరావు, అసిస్టెంట్ పీవో ఎ.వినోదకుమార్ లను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి, అకడమిక్ డైరక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు అభినందించారు.

**NEWS VISION**
**VISAKHAPATNAM CITY :: FRIDAY, 12th DEC -2025**



### ఆదిత్యలో మెగా రక్తదాన శిబిరం

**విశాఖ సిటీ, న్యూస్ విజన్ :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాబా గార్డెన్స్ లోని ఆదిత్య డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఉత్తరాంధ్ర రీజినల్ మేనేజర్ పి. రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ఏ. గణేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వి బాబ్జి శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. భాస్కరరావు, ఏపిఓ ఏ. వినోద్ కుమార్‌లను కాలేజీ యాజమాన్యం అభినందించింది.

# WORLD MEDITATION DAY, ADC DBG ON 21-12-2025






## JASWANTH RD PARADE DELHI MET DISTRICT COLLECTOR ON 09-02-2026



**ABHINAVA ANDHRA PAPER**

*VISAKHAPATNAM CITY :: TUESDAY,* **10th FEBRUARY, 2026**

### 'ఆదిత్య' విద్యార్థికి కలెక్టర్ అభినందన



**విశాఖపట్నం(కలెక్టరేట్), అభినవ ఆంధ్ర:** న్యూఢిల్లీలోని రిపబ్లిక్ డే పరేడ్ లో ఉత్సాహంగా పాల్గొన్న నగరంలోని ఆదిత్య కళాశాల విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. ఆదిత్య కళాశాలల డాబాగార్డెన్స్ శాఖకు చెందిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ పి.జశ్వంత్ కు ఇటీవల జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొన్నారు. కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ సోమవారం జస్వంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గణేష్ కుమార్, ఎన్.యస్.యస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ యస్.భాస్కరరావు పాల్గొన్నారు

# CLEANLINESS AWARENESS DRIVE 2026 CYCLING COMPETITION WINNERS ON 10-02-2026




**CLEANLINESS AWARENESS DRIVE 2026**
**CYCLING COMPETITION WINNERS**

**TRAFFIC RULES, PRESS CLIP IN EENADU, ADC DBG ON 26-03-2026**

# ఈనాడు
## విశాఖపట్నం



సదస్సుకు హాజరైన విద్యార్థులు

# సురక్షిత ప్రయాణం... అందరి లక్ష్యం..!

★ రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

★ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో సదస్సు

**జగదాంబకూడలి, న్యూస్‌టుడే :** రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా.. . ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని రెండో పట్టణ ట్రాఫిక్ సీఐ ఎం.శ్రీను సూచించారు. బుధవారం డాబాగార్డెన్స్ ఆదిత్య డిగ్రీ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.

★ ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ ఎం. శ్రీను మాట్లాడుతూ... 'విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదు. అవసరమైన వారు తప్పనిసరిగా శిక్షణ పొంది, ఆ తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి. ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేస్తున్న సమయంలో వారి కంట పడకూడదనే ఉద్దేశంతో వేగంగా ప్రయాణించి, పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులు, ఇతర బంధువులపై కఠిన చర్యలు ఉంటాయి.

☛ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలి. మద్యం తాగి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు. రోడ్లపై పోలీసుల సూచనలు పాటిస్తూ, వాహనాలు నడపాలి. యువత నిర్లక్ష్యంతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆయా ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల్లో విషాదమే మిగులుతుంది. పిల్లలపై ప్రేమతో తల్లిదండ్రులు వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేలా సురక్షితమైన ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నతస్థాయికి



మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ ఎం.శ్రీను, చిత్రంలో కళాశాల ఉత్తరాంధ్ర ప్రాంతీయ మేనేజర్ పి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఏ.గణేష్‌కుమార్

ఎదిగేలా ప్రణాళిలు సిద్ధం చేసుకోవాలి. అంతే కాని చెడు స్నేహాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు..'అని సీఐ సూచించారు.

☛ ఆదిత్య డిగ్రీ కళాశాల ఉత్తరాంధ్ర ప్రాంతీయ మేనేజర్ పి.రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఏ.గణేష్‌కుమార్ మాట్లాడుతూ.. . కళాశాలకు ద్విచక్ర వాహనాలపై వచ్చే విద్యార్థులంతా హడావుడిగా కాకుండా, కాస్త ముందుగానే బయలుదేరి క్షేమంగా రావాలన్నారు. అతివేగంతో ప్రయాణిస్తే అనర్థాలు తప్పవని సూచించారు.



రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణ అంశాలపై ఇటీవల నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో రూపొందించిన వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా ఘటనల్లో జరిగిన తప్పిదాలను గుర్తించి, అలాంటి వాటిని పునరావృతం చేయరాదని సీఐ శ్రీను సూచించారు.

### నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు



రోడ్లపై నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితేనే ఇబ్బందులు ఎదురవుతాయి. మనతో పాటు ఎదుటి వారు నిబంధనలు పాటించాలి. లేకపోతే అందరికీ నష్టమే. డ్రైవింగ్‌లో ఏకాగ్రత ఉండాలి. ఈ సదస్సులో ఎన్నో విషయాలు తెలిశాయి. –షణ్ముఖ

### లైసెన్స్ తీసుకుంటా..!



ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఎదురయ్యే అనర్థాలు తెలిశాయి. నేను కచ్చితంగా లైసెన్స్ తీసుకున్న తర్వాతే వాహనం నడుపుతా. సామాజిక అంశాలపై 'ఈనాడు' సంస్థ బాధ్యతగా సదస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయం. –లిఖిత